# సంస్కృతీ సంప్రదాయాలకు తెలంగాణ నిలయం


బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్

- ఆడబిడ్డలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- బతుకమ్మ చీరెల పంపిణీ

మహబూబాబాద్, అక్టోబర్ 4 : సంస్కృతీ సంప్రదాయాలకు తెలంగాణ నిలయని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పేర్కొన్నారు. బుధవారం 18 వ వార్డు పరిధిలోని మహిళలకు బతుకమ్మ చీరెలను మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, కమిషనర్ ప్రసన్నారాణితో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రపంచ వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు జరుపుకొంటున్నారన్నారు. అనంతరం స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ ఫరీద్, డీఈ ఉపేందర్, ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, ప్రధాన కార్యదర్శి గోగుల రాజు, కర్పూరపు పద్మ, దండెబోయిన వెంకన్న, విజయమ్మ, మార్నేని రఘు, బోనగిరి గంగాధర్, శివకుమార్, జన్ను మహేందర్, మెప్మా డీఎంసీ విజయ, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

### జర్నలిస్టులకు డబుల్‌బెడ్రూం ఇండ్లు మంజూరు

మహబూబాబాద్ : ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేసింది. బుధవారం ఎమ్మెల్యే శంకర్‌నాయక్, తహసీల్దార్ ఇమ్మానుయేల్, డీపీఆర్వో శ్రీనివాస్‌రావు 49 మందికి డబుల్ బెడ్రూం పట్టాలను అందజేశారు. మొత్తం 58 మంది జర్నలిస్టులకు ఇండ్ల పత్రాలు అందాయి. దీంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల కల నెరవేరింది.

### కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు లబ్ధి

మహబూబాబాద్ రూరల్ : ఆడబిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో బతుకమ్మ చీరెలను ఎమ్మెల్యే శంకర్ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు మహిళల అభ్యున్నతిని ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. వారు మహిళలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని విమర్శించారు. బీఆర్ఎస్‌ను మహిళలు ఆదరించాలన్నారు. రైతులకు మూడు పంటల సాగుకు నీరందిస్తున్న కేసీఆర్‌కు ప్రతి ఒక్కరు అండగా ఉండి భారీ మెజార్టీతో గెలిపించి గులాబీ జెండాను ఎగుర వేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, కమిషనర్ ప్రసన్నారాణి, కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షుడు తేళ్ల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ నాయక్, మండుల రఘు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


హనుమానగర్ తండాలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఎంపీ కవిత తదితరులు

## 3 గంటల కరెంటా.. 3 పంటలు కావాలా ?

- తేల్చుకోవాల్సింది ప్రజలే..
- ఎంపీ కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు, అక్టోబర్ 4 : మూడు పంటలు కావాలా ? మూడు గంటల కరెంటు చాలు అంటున్న కాంగ్రెస్ కావాలా ? ప్రజలు తేల్చుకోవాలని ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్రంలో ప్రతి తండాలో గల్లీ గల్లీకి రోడ్లను నిర్మించి రవాణా సౌకర్యాన్ని మెరుగుపర్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. ఒక్క మహబూబాబాద్ నియోజకవర్గంలోనే రూ. 150 కోట్లు వెచ్చించి ప్రతితండాకు రోడ్లు వేశామన్నారు. కాంగ్రెస్ నాయకుల చేతిలో మోసపోతే గోసపడతారన్నారు. 60 ఏళ్ల నుంచి సాధించుకోలేని అభివృద్ధి రాష్ట్రం సిద్ధించిన 9 ఏండ్లలోనే సాధించామన్నారు. అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.

### రూ. 9.70 కోట్ల రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన

మండలంలోని రత్తిరాతండా, హనుమాన్ నగర్ తండా, నల్లగుట్ట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఆవులేగ తండా, అవుసులతండా, కునాయి కుంట తండా, చెర్లలక్ష్మీతండా, అవులేగతండా, తాడియతండాతో పాటు మరికొన్ని తండాల్లో రూ. 9.70 కోట్లు వెచ్చించి బీటీ రోడ్ల నిర్మాణానికి ఎంపీ మాలోత్ కవితతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

### 36 గ్రామాలకు బతుకమ్మ చీరెలు

నెల్లికుదురు మండలంలోని 36 గ్రామాలకు చెందిన మహిళలకు 17,200 బతుకమ్మ చీరెలను ప్రభుత్వం పంపిణీ చేసిందని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు.

### కార్యకర్తలను కాపాడుకుంటా..

బీఆర్ఎస్‌లో చేరిన వారిని కాపాడుకుంటానని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన 45 యాదవ కుటుంబాలు వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.

### కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

మండలంలోని హనుమాన్ నగర్‌తండా, జామతండా రత్తిరాంతండా గ్రామాల్లో యువతకు కేసీఆర్ క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, ఆర్బీఎస్ జిల్లా కోఆర్డినేటర్ భూక్యా బాలాజీ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరిపాటి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, నెల్లికుదురు సర్పంచ్ బీ యాదగిరిరెడ్డి, ఎంపీటీసీ వెన్నాకుల వాణి, సర్పంచ్‌లు గుగులోత్ శారదా హనుము, బానోత్ భీముడు, బిక్కునాయక్, గుగులోత్ శారదా శ్రీనివాస్, నల్లాని నవీన్‌రావు, రామగిరి సొసైటీ చైర్మన్ గుండా వెంకన్న, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కే విజయ్ యాదవ్, నాయకులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.


పాఠశాలకు కంప్యూటర్‌ను బహూకరిస్తున్న నిర్మలాదేవి

## పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

నెల్లికుదురు, అక్టోబర్ 4 : మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ నిర్మలాదేవి కంప్యూటర్, ప్రొజెక్టర్, స్క్రీన్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో హెచ్‌ఎం ఏ రవి మాట్లాడుతూ నిర్మలాదేవిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

దంతాలపల్లి, అక్టోబర్ 4 : మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన దివ్యాంగుడు చిటూరి యాకన్న (31) సెప్టెంబర్ 18న విరోచనాలు, జ్వరంతో గ్రామంలోని ఆర్‌ఎంపీ గుండాల ఐలయ్య దగ్గరికి వెళ్లాడు. యాకన్నకు ఆర్‌ఎంపీ ఇంజక్షన్ ఇచ్చాడు. వెంటనే యాకన్న పరిస్థితి విషమించడంతో బాధితుడిని తొర్రూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించారు. ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. దీంతో ఆర్‌ఎంపీ నిర్లక్ష్యంతోనే యాకన్న మృతి చెందాడంటూ యాకన్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఐలయ్య ఇంటి ఎదుట ఆందోళన చేపట్టారు. పోలీసులు యాకన్న మృతదేహానికి పోస్టుమార్టం కోసం మహబుబాబాద్ దవాఖానకు తరలించారు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో ఐలయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేశ్‌బాబు తెలిపారు.

## అప్రమత్తంగా ఉండాలి

వాజేడు, అక్టోబర్ 4 : సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని వాజేడు ఎస్సై చవళ్ల వెంకటేశ్వర రావు సూచించారు. మండలంలోని మొరుమురు గ్రామంలో బుధవారం సీఆర్పీఎఫ్ పోలీసులతో కలిసి పర్యటించిన ఎస్సై గ్రామస్తులకు సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వొద్దన్నారు. గ్రామంలోకి ఎవరైనా అపరిచితులు వస్తే ఆశ్రయం కల్పించొద్దని, వారి వివరాలు తమకు తెలియజేయాలని ఎస్సై సూచించారు.

# ఆడబిడ్డలకు సర్కారు సారె

- వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్
- బతుకమ్మ చీరెలు పంపిణీ


నర్సింహులపేట, అక్టోబర్ 4 : పండుగను మహిళలు ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర సర్కారు సారె అందిస్తున్నదని వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అన్ని గ్రామాలకు చీరెలు పంపిణీ చేశారు. మండవ్యాప్తంగా 9,668 మందికి ప్రస్తుతం 6,840 చీరెలు వచ్చినట్లు ఎంపీడీవో భారతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో సోంలాల్, ఖాజామియా, జేపీఎస్‌లు, వినోద్ కుమార్, సాత్విక్, ఉపేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

### నేడు మరిపెడలో బతుకమ్మ చీరెల పంపిణీ

మరిపెడ : మున్సిపల్ కేంద్రంలోని ఇండోర్ స్టేడియం అండ్ ఆడిటోరియంలో గురువారం ఎమ్మెల్యే రెడ్యానాయక్ బతుకమ్మ చీరెల పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో కేలోత్ ధన్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తుందన్నారు. బతుకమ్మ చీరలతో పాటు గృహలక్ష్మి, కేసీఆర్ క్రీడా సామగ్రి పంపిణీ ఉంటుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయం చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొననున్నట్లు వెల్లడించారు.

### దొర్నకల్‌లో..

డోర్నకల్ : చాప్లాతండాలో ఆడపడుచులకు సర్కారు అందించిన బతుకమ్మ చీరెలను సర్పంచ్ పాండూనాయక్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకైన బతుకమ్మ పండుగకు ఏటా సీఎం కేసీఆర్ చీరెలు అందిస్తున్నారన్నారు. ఆడబిడ్డలు బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మీర్జా మున్వర్ భేగ్, ఉప సర్పంచ్ మోహన్, పంచాయతీ కార్యదర్శి సంపత్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నర్సింహులపేట : గ్రామాలకు చీరెలు అందిస్తున్న వైస్ ఎంపీపీ దేవేందర్


డోర్నకల్ : చాప్లాతండాలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ పాండూనాయక్


బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ జ్యోతిర్మయి

## కేసీఆర్ పాలనలో మహిళలకు తగిన గుర్తింపు

**ఎంపీపీ రాజేశ్వరి, జడ్పీటీసీ జ్యోతిర్మయి**

పెద్దవంగర, అక్టోబర్ 4 : కేసీఆర్ పాలనలో మహిళలకు తగిన గుర్తింపు లభిస్తున్నదని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జడ్పీటీసీ జ్యోతిర్మయి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ అన్నారు. బుధవారం పెద్దవంగర, చిట్యాల గ్రామాల్లో వేర్వేరు కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చీరెలను మహిళలకు అందించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించి మహిళ అభివృద్ధికి కావలసిన సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. అలాగే పలు గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్, ఉప సర్పంచ్‌లు రాము లచ్చమ్మ, పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, రాజు, వీరన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.